నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం 19 మే 2023

గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలల్లో అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

- 25 వరకు గడువు
- రీజినల్ కోఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ వెల్లడి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోని చేగుంటలోగల గిరిజన సంక్షేమ బాలికల క్రీడా గురుకుల పాఠశాలలో 5వ తరగతి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త టి. సంపత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 25 వరకు ఆసక్తిగల విద్యార్థినులు www. tgtwgurukulam.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2022-23 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదివిన ఎస్‌టీ విద్యార్థినులు అర్హులని పేర్కొన్నారు. లిమిటెడ్ సిట్స్ ఎస్‌సీ, బీసీ, ఓసీ ఉన్నాయని వివరించారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రండి

- ఎల్లారెడ్డి పురపాలక కమిషనర్ జగ్జీవన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణంలో రోజురోజుకూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, మరికొన్ని రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగుతాయని, అందువల్ల ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని ఎల్లారెడ్డి పురపాలక కమిషనర్ జగ్జీవన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావొద్దని, వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రబీ కొనుగోళ్ల లక్ష్యం చేరేనా?

7.43 లక్షల మెట్రిక్ టన్నుల టార్గెట్

- కొన్నది 4.68 లక్షల మెట్రిక్ టన్నుల
- మరో లక్ష కొనే అవకాశం
- కొన్న వడ్లపైసలూ పెండింగ్
- రైతులకు రూ.438 కోట్ల బాకీ



రబీ ధాన్యం కొనుగోళ్ల అసలు లక్ష్యం చేరడం లేదు. జిల్లాలో 7.43 లక్షల మెట్రిక్ టన్నుల(ఎం.టీ) ధాన్యం కొనుగోలు చేయాలని టార్గెట్‌గా నిర్ణయించుకున్నా.. ఇప్పటి వరకు కేవలం 4.68 లక్షల ఎం.టీ ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొని కొనుగోళ్ల ప్రక్రియను నిలిపేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ఇక కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి కూడా పెద్దఎత్తున రైతులకు ప్రభుత్వం బకాయి పడింది. జిల్లాలో ఇంకా రూ.438 కోట్లు రైతులకు రావాల్సి ఉంది. ఇక ఈ సీజన్‌లో కడ్తా రైతుల పాలిట శాపంగా మారింది. గతంలో జిల్లాలో కడ్తా తీయకుండా కొనుగోలు చేయించిన చరిత్ర ఉండగా.. ఇప్పుడు రైతులే కడ్తాకు అంగీకరించి ధాన్యం అమ్మకం చేస్తున్నారని పౌరసరఫరాల అధికారులు చెప్పడం గమనార్హం.

కొనుగోలు వేగవంతం చేస్తా

రబీ సీజన్ కొనుగోలు త్వరలో వేగవంతం చేస్తాం. ఈ సమయంలోనే యూరియా సరఫరా, సీఎంఆర్ ధాన్యం పంపిణీ తదితర అవసరాల ద్వారా లారీల కొరత ఏర్పడింది. రెండు, మూడు రోజుల్లో లారీలు అందుబాటులోకి వస్తే కొనుగోలు వేగవంతం అవుతుంది. తరుగు తీయకుండా రైతులు తేమ శాతం నిబంధనలు పాటించడంతో పాటు చెన్నీ పట్టడం చేయడం లేదు. రైతులు తమ ఇష్టంతోనే తరుగు తీసేందుకు అంగీకరించి ధాన్యం అమ్ముతున్నారు. లారీల నుంచి రైస్‌మిల్లర్లు ధాన్యం దించుకోకుంటే డిప్యూటీ తహశీల్దార్లు ఎక్కడ స్థలం ఉంటే అక్కడ దించుతున్నారు. - పౌరసరఫరాల శాఖాధికారి చంద్రప్రకాష్

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలో రబీ సీజన్‌లో మొత్తం 5,01,970 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో 4,00,414 ఎకరాల్లో వరి పంట సాగయ్యింది. సాధారణ విస్తీర్ణంతో పోల్చితే 142 శాతం అధికంగా వరి సాగు చేశారు. అయితే రబీ సీజన్‌లో మొత్తం పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కానుందని అంచనా వేశారు. అందులో జిల్లా యంత్రాంగం కొనుగోలు కేంద్రాల ద్వారా 7.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దాదాపు రబీ సీజన్ ముగిసి.. మరో పది రోజుల్లో ఖరీఫ్ సాగుకు రైతన్న సిద్ధమవుతున్నప్పటికీ.. కొనుగోలు ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. 7.43 లక్షల మెట్రిక్ టన్నుల్లో ఇప్పటి వరకు కేవలం 4.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. మొత్తం 483 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరించాలని నిర్ణయించినప్పటికీ.. ప్రస్తుతం 469 మాత్రమే కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల ద్వారా మరో లక్షల మెట్రిక్ టన్నులు సేకరించే అవకాశం ఉన్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇక కొనుగోలు చేసిన ధాన్యం కూడా సరైన సమయంలో అన్‌లోడింగ్ అవడం లేదు. ఫలితంగా కాంటా అయినా రోడ్లపై నుంచి ధాన్యం కదలడం లేదు.

ధాన్యం డబ్బులు రూ.438 కోట్ల పెండింగ్..

రబీ సీజన్‌కు సంబంధించి ఇంకా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.438 కోట్లు చెల్లించాల్సి ఉంది. మొత్తం రూ.942 కోట్ల ధాన్యం కొనుగోలు చేయగా.. అందులో నుంచి ఇప్పటి వరకు రైతులకు రూ.504 కోట్లు చెల్లించారు. మరో రూ.438 కోట్లు పెండింగ్ ఉంది. రైతులకు రబీ ధాన్యం డబ్బులు వస్తేనే వరి కోత మిషన్లకు, కూలీలకు కూలి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఖరీఫ్‌కు అవసరమైన సాగుకు సిద్ధమవుతారు.

కడ్తాతో రైతుల పరేషాన్..

ఈసారి జిల్లాలో కురిసిన అకాల వర్షాలను సాకుగా చూపి మిల్లర్లు అందినకాడికి రైతులను దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఈసారి వర్షాల సాకు చూపి నాలుగు నుంచి ఐదు కిలోల కడ్తా తీస్తున్నారు. ఇదేంటని అడిగితే ధాన్యం దించుకోబోమని భయపెడుతున్నారు. జిల్లాలో గతంలో కిలో కడ్తా తీయకుండా ధాన్యం కొనుగోలు చేసిన చరిత్ర ఉంది. ఆ తరువాత కడ్తా తీసినా కిలో నుంచి కిలోన్నర మాత్రమే కడ్తా తీసేవారు. కడ్తా విషయంలో అప్పటి కలెక్టర్, పౌరసరఫరా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించడంతో రైతులకు లాభం జరిగింది. కానీ ఈసారి అందుకు విరుద్ధంగా పరిస్థితులుండటంతో ఇష్టారీతిన కడ్తా తీస్తున్నారు.



నిరసనలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలి

- ప్రజా సంఘాల డిమాండ్
- బ్రిజ్ భూషణ్ సింగ్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారతదేశానికి పతకాలు తీసుకొచ్చినటువంటి రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు నూర్జహాన్, పిట్ల సరిత, సబ్బని లత, ఆకుల అరుణ డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో నిరసన చేస్తున్న మహిళా రెజ్లర్‌లకు మద్దతుగా దేశవ్యాప్త నిరసనలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బ్రిజ్ భూషణ్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ పోటీల్లో పతకాలను సాధించిన మహిళ రెజ్లర్లను, రెజ్లింగ్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షులు, లోక్‌సభ సభ్యుడు అయినా బ్రిజ్ భూషణ్ సింగ్, లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గత 20 రోజులుగా నిరసనలు చేస్తున్న నేపథ్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళా రెజ్లర్లపై ఈనెల మూడవ తేదీ రాత్రి పోలీసులు దురుసుగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. నిందితులపై చట్టబద్ధంగా చర్య తీసుకోవాల్సింది పోయి, బాధితులపైనే జులుం చేయడం, బాధితుల ఫిర్యాదులు పట్టించుకోకపోవడం, బీజేపీ ప్రభుత్వం నేరస్తులకు బాసటగా నిలవడం సిగ్గుచేటన్నారు. మహిళా రెజ్లర్లకు ప్రజల నుంచి వస్తున్న మద్దతుకు భయపడి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కూడా అతనిపై చర్య తీసుకోకపోవడం ప్రభుత్వం మాటలకు చేతలకు ఉన్న దూరాన్ని చూయిస్తుందని తెలిపారు. బేటి బచావో బేటి పడావో అన్నది నేతి బీర సామెత వంటిదే అనిపిస్తుందని వివరించారు. బాధితుల్లో మైనర్లు ఉండటం వల్ల వెంటనే ఫోక్సో చట్టం కింద నిందితుడిని అరెస్టు చేసి సమగ్ర దర్యాప్తు చేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలన్నారు. రెజ్లర్ల, ఇతర మహిళ క్రీడాకారులకు రక్షణ కల్పించాలని, మేరీ కోమ్ రిపోర్టును బయటపెట్టాలని, బీజేపీ మహిళ ప్రజా ప్రతినిధులు స్పందించాలని, ప్రభుత్వ ఉదాసీన వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇలాగే ప్రేక్షక పాత్ర కొనసాగిస్తే దేశంలోని మహిళలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. సీపీఐ(ఎం) పెద్ది వెంకట్రాములు, న్యూడెమోక్రసీ ఆకుల పాపయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. ఒకవైపు బేటి బచావో బేటి పడావో నినాదిస్తూ మరొకవైపు వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తులను మద్దతుగా నిలవడం కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్, సీపీఐ(ఎం), సీపీఐ(యంయల్) న్యూడెమోక్రసీ నాయకులు వేల్పూర్ భూమయ్య, నీలం సాయిబాబా, ప్రజాసంఘాల నాయకులు బి.భూమన్న, శివకుమార్, సత్యం, ఏఐఎస్ఎఫ్ రఘురాం సాయిరెడ్డి, జన్నారపు రాజేశ్వర్, మనోజ్, లక్ష్మీ, రాధ, బండమీద నర్సయ్య, స్నేహిత, నిఖిల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు అజారుద్దీన్, ఎస్ఎస్‌యూఐ వేణురాజ్, కాలు జాన్, ఫారూఖ్ నిసార్ పాల్గొన్నారు.



బ్రిజ్‌భూషన్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయం 2023-24లో 11వ తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ప్రవేశ పరీక్ష కోసం ఈ నెల 31లోగా www.navo-daya.gov.in వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సీబీఎస్ఈ సిలబస్ ఉంటుందని చెప్పారు. జూలై 22, శనివారం 2023న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

స్పీకర్ ఆదేశాలతో ఆలయ భూముల సర్వే



సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కొచ్చెరి మైసమ్మ ఆలయ భూముల వివరాలను సేకరించి లేఅవుట్ చెయ్యాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు గురువారం నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామ శివారులో ఉన్న కొచ్చెరి మైసమ్మ దేవాలయానికి చెందిన భూములను సర్వే చేశారు. ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తి స్థాయిలో సర్వే చేసి ఆలయ భూముల వివరాలు ప్రకటించడంతో పాటు ఆలయ భూములను సర్వే చేయించి హద్దురాళ్లు, ఆలయంలోకి వెళ్లేందుకు దారులు ఉండేలా చూడాలని అధికారులను గ్రామస్థులు కోరారు. కొచ్చెరి మైసమ్మ ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం వద్ద అసౌకర్యాలు ఏర్పడుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు. భక్తుల సౌకర్యార్థం రూ.1.35 కోట్లతో మెయిన్ రోడ్డు నుంచి లింగంపల్లి తాండా వరకు తారు రోడ్డు, ఆలయం వద్ద రూ.40 లక్షలతో సీసీ రోడ్లు వేయడానికి నిధులు మంజూరు చేశారు. వసతి గృహాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. రూ.1.50 కోట్లతో వసతి గృహాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు, మండలాధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ తెలిపారు. వీరి వెంట రెవెన్యూ ఆర్ఐ హనుమాన్లు, అనిల్, సర్పంచ్ యశోద మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ వెంకటరావు సూచించారు. గురువారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట నసురుల్లాబాద్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, లోన్‌యాప్, ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి యాప్స్‌లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ లాంటి పోస్టులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు అధికారులుగా మాట్లాడేవారిని, రుణాలు ఇస్తామని చెప్పే వారిని నమ్మొద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అపరిచితుల మాటలను నమ్మొద్దని, వారికి ఎలాంటి వివరాలు చెప్పొద్దని, మోసపూరిత ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. అవగాహనతోనే ఆన్‌లైన్, సైబర్ మోసాలను అడ్డుకోవచ్చని ఏఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రైతులు, ప్రజలు ఉన్నారు.

జీలుగతో దిగుబడి

- విత్తనాలు చల్లి దిగుబడి పెంచుకోవాలి
- డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-విలేకరుల బృందం



వర్ని : జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్

వర్ని : జీలుగ విత్తనాలు చల్లి రైతులు దిగుబడి పెంచుకోవాలని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాత వర్ని గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు జీలుగ విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. రైతులు వానాకాలంలో జీలుగ విత్తనాలు వేయడం ద్వారా దిగుబడి ఎక్కువ వస్తుందని, పెట్టుబడి తగ్గుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నామాల సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపాల్, జాకోర పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, శివన్నారాయణ, మండల వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్‌రెడ్డి, ఏఈఓ అరుణ్, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చందూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ అశోక్ కూతురు నూతన వస్త్ర ధారణ కార్యక్రమంలో పోచారం భాస్కర్‌రెడ్డి, బాన్సువాడ ఇన్చార్జి సురేందర్‌రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

కోటగిరి : మండల కేంద్రంలోని ఎత్తొండా సొసైటీలో రైతులకు సబ్సిడీ రూపంలో జీలుగ విత్తనాలను జెడ్పీటీసీ శంకర్ పటేల్, ముఖ్య అతిథిగా పోచారం సురేందర్‌రెడ్డి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుల సంక్షేమాన్ని కృషి చేస్తుందని అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించామని, రైతులకు జీలుగా విత్తనాల పంపిణీ చేపట్టడం జరిగిందని ఈ అవకాశాలు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. కోటగిరి మండలానికి వచ్చిన మొత్తం 200ల క్వింటాళ్ల జీలుగ విత్తనాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సరఫరా చేయనున్నట్టు వివరించారు. ఆసక్తి గల రైతులు తమ వెంట పట్టా పాస్ బుక్కు, ఆధార్‌కార్డ్ జిరాక్స్‌తో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి పర్మిట్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ భర్త శ్రీనివాసరావు, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, విండో అధ్యక్షులు అశోక్ పటేల్, ఎంపీటీసీ అనంత విటల్, హగ్గు హనుమంతు, బీఆర్ఎస్ నాయకులు కిషోర్, మాజీ సర్పంచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


బోధన్ : బోధన్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సొసైటీ చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్, ఏడీఏ సంతోష్ కుమార్ జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన్ మండలానికి 400 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చాయన్నారు. బోధన్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కావున రైతులు పట్టా పాస్ బుక్కు, ఆధార్‌కార్డ్ జిరాక్స్ తీసుకువచ్చి సంబంధిత ఏఈఓలను సంప్రదించి పర్మిట్ తీసుకోవాలని సూచించారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా ధర రూ.1564.80/- ఉండగా.. ప్రభుత్వం సబ్సిడీపై రూ.842.70కే రైతులకు అందిస్తుందని అన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఈఓ ఉమాకాంతం, సొసైటీ వైస్ చైర్మన్ మానాబాయి, ఏఈఓ ఉమా, శ్యామల, రైతులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాలు సిద్ధం..

రెంజల్ : మండల కేంద్రంలోని సింగిల్ విండో, దూపల్లి సింగిల్ విండో కార్యాలయాలలో రైతులకు జీలుగు విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ విస్తీర్ణధికారుల వద్ద టోకెన్లు తీసుకొని సింగిల్ విండో కార్యాలయాలకు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు.



కోటగిరి : విత్తనాలు పంపిణీ చేస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి



బోధన్ : విత్తనాలు పంపిణీ చేస్తున్న సొసైటీ చైర్మన్, ఏడీఏ

మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం హైదరాబాదులో కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరు చేయడంతో పాటు, ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభించేందుకు నేషనల్ మెడికల్ కమిషన్ నుంచి అనుమతులు ఇప్పించారని తెలిపారు. కామారెడ్డి పట్టణ శివారులో నరసన్నపల్లి గ్రామం వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని బస్వాపూర్, తలమడ్ల, బీబీపేట, వడ్లూరు ఎల్లారెడ్డి, చిన్నమల్లారెడ్డి, ఈస్సన్నపల్లి, గ్రామాలలో నూతనంగా హెల్త్ సబ్ సెంటర్‌ల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

ముగిసిన కంటి వెలుగు

- అధికారులకు సన్మానం



మాట్లాడుతున్న వైద్యాధికారిణి

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరం గురువారంతో ముగిసింది. సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 15 గ్రామాల్లో అమర్లబండ గ్రామంలో ప్రారంభమై పద్మాజివాడి గ్రామంలో కంటి వెలుగు శిబిరం ముగిసింది. 114 రోజులు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ అస్మా అఫ్రిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో కంటి వెలుగు విజయవంతం అయిందని, అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పీహెచ్‌సీ పరిధిలో 31,000 జనాభా ఉండగా.. 16,160 మందికి కంటి పరీక్షలు చేసి, 3992 మందికి రీడింగ్ అద్దాలు, 1900 మందికి ఆడర్ అద్దాలు, 1000 మందికి శస్త్రచికిత్సల కొరకు పంపినట్లు తెలిపారు. తుక్కోజివాడి, తిమ్మోజివాడి గ్రామాల్లో ఎక్కువ మందికి మోతుబిందు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంటి వెలుగు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. దుమ్ము ధూళి పడకుండా అద్దాలు చాలామంది అడిగినట్టు గుర్తు చేశారు. అటువంటి అద్దాలు అందిస్తే బాగుంటందని ప్రజాప్రతినిధులకు సూచించారు. మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరంలో పాల్గొన్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చంద్ర శేఖర్‌కు డాక్టర్‌కు, సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గైని అనసూయ, జడ్పీటీసీ కమిలి నర్సింలు, ఎంపీటీసీ సుజాత, రైతుబంధు మండల అధ్యక్షుడు ఏలేటి భూంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఉపసర్పంచ్ రజియొద్దీన్, సీయచ్ఓ నాగరాజు, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్తలు మామిండ్ల సవిత, అంబిక తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న ఉపాధ్యక్షులు నారాయణ గుప్తా

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నారాయణ గుప్తా డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని సౌత్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 16 ద్వారా జూనియర్ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేసిన కాంట్రాక్టు లెక్చరర్‌లను క్రమబద్ధీకరించాలని, తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు యాలాద్రి, నర్సయ్య, శ్రీకాంత్, రమాదేవి, నిరంజన్, దిలీప్, వైశాలి, శ్రీమాతా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
శుక్రవారం 19 మే 2023

తాగునీటి కొరత తీర్చాలి

- భగీరథ చీఫ్ ఇంజనీర్‌కు వినతి



నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని సీతాయిపేట గ్రామంలో తాగునీటి సమస్య తీర్చాలని గురువారం గ్రామానికి వచ్చిన మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ రామచంద్రంకు గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా బారస మాజీ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లోక్కిడి విజయ రాములు లు కలిసి త్రాగునిటీ సమస్యపై వివరించి చెప్పారు. వినతి పత్రం అందించిన వారిలో ఉప సర్పంచ్ నిశాంత్, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

మంచిప్పలో బోరు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో ప్రజలు వేసవికాలంలో నీరు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిసిన వెంటనేరూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బోరు మంజూరు చేయించి గురువారం బోర్ వేయిచారు. బోరు వేయగానే వెంటనే నీరు కూడా రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించినందుకు సర్పంచ్ ఇందూరు సిద్ధార్థ, రూరల్ ఎమ్మెల్యేకరు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ కోఆప్షన్ అజీమ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, జడ్పీ చైర్మన్ విఠల్ రావు
- రూ.8 కోట్లతో శంకుస్థాపనలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని రుప్లా నాయక్ తాండ, సామ్యనాయక్ తాండ, చంద్రాయన్ పల్లి గ్రామాల్లో రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా పరిషత్ చైర్మన్ దదన్నగారి విఠల్ రావుతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని, మారుమూల గ్రామాలలో సైతం రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు సీఎం కోట్ల అధిరూపాయల నిధులను కేటాయిస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలు చేయడం తప్ప చేసింది శూన్యమని, సోషల్ మీడియాలో తప్పుడు సంకేతాలు పంపుతూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఎంపీ అరవింద్ తండ్రి కొడుకులకు సంవత్సరానికి 5 కోట్ల ఎంపి ఫాండ్ వస్తుందని, నాలుగు సంవత్సరాల మొత్తం 50 కోట్లు నిధులు ఏం చేశారో చెప్పాలన్నారు..? అబద్దాలు ప్రచారం చేసుకోవడం పబ్బం గడపడం, వచ్చిన ఫండ్ కమిషన్‌లమీద ఇతరులకు ఇచ్చుకున్నారని ప్రజలు గమనించాలని సూచించారు. కేసీఆర్ రాష్ట్రం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కానీ ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వం దేశానికి 100 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఆదానీ కి అంబానీ కి దేశ సంపదను కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటు వారికి అమ్ముతూ దేశాన్ని అప్పుల మయంగా మార్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికే చెల్లుతుంది ఆయన మండిపడ్డారు. రుప్లా నాయక్ తాండ..ఆర్%డ%బి బి.టి రోడ్డు రూప్లానాయక్ తాండ నుండి మేగ్యానాయక్ తాండ వరకు రూ. 4 కోట్ల 25 లక్షల నిధులు, రూప్లానాయక్ తాండలో రూ. 20 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, రూప్లానాయక్ తాండ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు సర్పంచ్ బాదవత్ అరుణ, గిరిజనుల సదర్ నాయక్ రాజు నాయక్‌తో పాటు పలువురు తండా పేద్దలు, యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సామ్యనాయక్ తాండ, చంద్రాయన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పీఅర్ రోడ్డు -సామ్యనాయక్ తాండ బిటి రోడ్డు నిర్మాణం 85.00 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చంద్రాయన్ పల్లి గ్రామంలో 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రం రూ. 2.10 కోట్లు, దేవి తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కు 20లక్షలతో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, జెడ్పీటీసి సుమన రవి రెడ్డి, మండల వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి గంగా దాస్, సర్పంచులు, ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, రఘునథన్ రాము, సర్పంచ్ బి.అరుణ, సర్పంచ్లు లలిత దాస్, తేలు విజయ్ కుమార్, అంబర్ సింగ్, మోహన్ నాయక్, మమత శేఖర్, మోహన్ నాయక్ , ఎంపిటిసిలు చింతల దాస్, సరిత సుదీర్, మారంపల్లి సుధాకర్, పరుశురాం నాయక్, బాబురావు, కచ్చుకాయల అశ్విని శ్రీనివాస్, లలిత, మహిళా అధ్యక్షులు పులి వసంత సాగర్, సొసైటి చైర్మన్ గోవర్ధన్, బాదవత్ రాజు నాయక్, పాశం కుమార్, బిరిష్ శేట్టి, కోఅప్షన్ షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్

జొన్నలాప తిని 4 బర్రెలు మృత్యువాత

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వెంపల్లి గ్రామంలో గురువారం జొన్నలాప తిని నాలుగు బర్రెలు మృతి చెందినట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సిబ్బంది ప్రణీత్ తెలిపారు. మరో రెండు ఏడాదిన్నర వయస్సు గల దూడలు సైతం లాప తిని మృతి చెందినట్లు పేర్కొన్నారు. జొన్నలాప తిన్న మిగితా బర్రెలకు ప్రథమ చికిత్స చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

వీవోఏల భిక్షాటన



సిరికొండ : సమ్మెలో కూర్చున్న వీవోఏలు

నవతెలంగాణ-ధర్పల్లి/సిరికొండ

ఐకేపీ వీవోఏలు తమ సమస్యల పరిష్కరానికి చేపడుతున్న సమ్మె గురువారం నాటికి 25 వ రోజుకు చేరింది. గురువారం మండలకేంద్రంలో భిక్షాటన చేసినట్లు వీవోఏల మండల అధ్యక్షుడు ఎండి నయీమ్ తెలిపారు. కార్యక్రమంలో గంగలక్ష్మి, అనసూయ, అలేఖ్య లతా, స్వరూప, లాస్య, రజిని, కవిత, వనజ, కృష్ణవేణి, మంజుల, జోష్నా తదితరులు పాల్గొన్నారు,

సిరికొండ:మండలంలో చేపట్టిన సమ్మెలో వీవోఏలు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమపైన చిన్న చూపు చూడటం బాధాకరమని అన్నారు. నిరవధికంగా సమ్మె చేస్తున్నా పట్టనట్లు ఉండటం సిగ్గు చేటని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయనైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. అధ్యక్షుడు మూన్ సింగ్, స్వామి, లలిత, కవిత, సునీత, లక్ష్మీ వినోద్, రాం చందర్, పౌజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

చేపూర్ సాయిబాబా ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల నిర్వహణలో గడ్డమీది లింగాగౌడ్ - లావణ్య, ఈశ్వర్ సాయగౌడ్, స్ఫూర్తి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇందూరు సాయన్న, ఎంపీటీసీ బాల నర్సయ్య,ఆలయ కమిటీ అధ్యక్షులు రాజారెడ్డి,గౌరవ అధ్యక్షులు మరియు కోశాధికారి సురేష్ రుక్మాజీ లు మాట్లాడుతూ ప్రతీ గురువారం సాయిబాబా సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించేవారు 5వేల రూపాయలు కమిటీ వారికి చెల్లిస్తే వారి పేరు మీద అన్నదానం జరుపబడుతుందని అన్నారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.అశోక్, ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్, సలహాదారులు కత్తి శ్రీను, బి.సాయన్న, ఎం.గిరీష్, దేవిదాస్, స్వామిదాస్ ,పూజారులు కిరణ్, కిరీటి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, చేపూర్ గ్రామప్రజలు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

కోటార్మూర్‌లో పట్టపగలే చోరీ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్‌లోగల 5వ వార్డులో పట్టపగలే చోరీ జరిగింది. మాజీ వార్డు సభ్యుడు తీగల లక్ష్మీ లింబాగౌడ్ సిద్ధిపేట్‌లో బంధువుల వద్దకు ఐదు రోజుల కింద కూతురుతో కలిసి వెళ్లాడు. ఇంటి వద్ద వీరి కుమారుడు ఒక్కడే ఉన్నాడు. గురువారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. గంటలోపు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డట్టు కుమారుడు నవతేజ గౌడ్ తెలిపారు. రెండు తులాల బంగారం, 25 వేల నగదు గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. చోరీ విషయం తెలిసి తల్లిదండ్రులకు చుట్టుపక్కల వారికి తెలిపాడు. చోరీ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు తెలిపారు.

అనాథశ్రమంలో అజయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పుస్తకాలు పెన్నులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోదరుడు, యూత్ ఐకాన్ అజయ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం బిఆర్ఎస్ మండల యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ ఆశ్రమం మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్‌లో పిల్లలతో కేక్ కట్ చేయించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, యూత్ నాయకులు మంగలి రాకేష్, అజయ్, స్వరాన్, తదితరులు పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు అందుకున్న కేశ్‌పల్లి రవి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని సీనియర్ దళిత నాయకుడు కేశ్‌పల్లి రవికి హైదరాబాద్ లోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ దళితరత్న అవార్డు అందజేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ తరపున దళిత జాతి సమస్యలపై కృషిచేసిన రవికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ శ్యాం కుమార్,జిల్లా అధ్యక్షులు నక్కీ విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కేశ్‌పల్లి రవి

మినీ గురుకులాల్లో ప్రవేశాలకు అడ్మిషన్లకు గడువు పెంపు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దుర్గానగర్ మినీ గురుకులంలో ప్రవేశాలకోసం దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని ఈనెల 19 వరకు కల్పించినట్లు రీజనల్ కోఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మినీ గురుకులాల్లో గల ఖాళీల భర్తీ కోసం మండల గిరిజన విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్ ప్రక్రియ జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదంతో పూర్తి చేస్తామని వివరించారు. పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

20న ఉద్యోగమేళ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 20 న ఉద్యోగ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఉద్యోగమేళాకు వన్ కార్డు బిజినెస్ సొల్యూషన్స్ నిజామాబాద్ Solutions) (One Card Business నిజామాబాద్ జిల్లా పరిధిలోనే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ మేనేజర్, టీంలీడర్ ఉద్యోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్హత ఏదైనా డిగ్రీ వయోపరిమితి ఉండాలని, ఆసక్తి గల నిరుద్యోగ యువకులు 30 సంవత్సరాలపైన వారు హాజరుకావాలని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయంలో హాజరుకావాలని పేర్కొన్నారు. ఉద్యోగమేలకు వచ్చే అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు ఆధార్ కార్డు ఎస్ఎస్సి మెమోతో పాటు బయో డేటా తీసుకొని నిజామాబాద్‌లోగల జిల్లా ఉపాధి కార్యాలయం శివాజీ నగర్ నిజామాబాద్‌లో హాజరు కావాలని తెలిపారు. వివరాల కోసం 9581768413, 9959456793, 6305743423, నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన జెస్సు అనిల్ కుమార్, వాణి కూతురు జెస్సు ఆశ్రిత ఇటీవలే విడుదలైన సీబీస్ ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ గురువారం శాలువా పూలమాలతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పట్వారి తులసి కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతిభ కనబరుస్తూ తాము ఎంచుకున్న లక్ష్యాన్ని పట్టుదలతో కృషిచేసి సాధించాలని, తన వంతు సమాజానికి సేవ చేయాలని తెలిపి, వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జెస్సు ఆశ్రిత మాట్లాడుతూ ఈ ఉత్తీర్ణత శాతానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన గురువులకు, తల్లిదండ్రులకు, సన్నిహితులకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ అయ్యి సేవలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలను చదువులో ముందుండే విధంగా తల్లిదండ్రులు, సమాజం తోడ్పడాలని , అదేవిధంగా పట్వారి తులసి సమాజ సేవలు నేటి విద్యార్థులకు యువతరానికి ఆదర్శమని ,వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు జయ్ ప్రకాష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చౌకే చిన్నయ్య, రాజ్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పార్టీల వారికి ఒకే నిబంధన ఉండాలి

టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాద గౌడ్

నవతెలంగాణ-ఆర్మూర్

టీటీడీపీ మహానాడు ప్రోగ్రాం అయిన తెల్లారే బంటింగ్, ఫ్లెక్సీలు , జండాలు తీయించడం బాధాకరమని కనీసం రెండు రోజులైనా ఉంచితే బాగుండేదని టిటిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదాగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌కు సైతం తెలిపినట్టు పేర్కొన్నారు. నియమ నిబంధనలు అన్ని పార్టీలకు వర్తింపజేయాలని మాట మార్చవద్దని తెలిపారు.

క్రాప్‌లోన్ రెన్యూవల్ చేసుకుంటే వడ్డీమాఫీ

మేనేజర్ నవీన్‌కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పంట రుణాలు, పంట రుణాల చెల్లింపులు, వ్యవసాయ, వ్యవసాయేతర రుణాల గురించి వివరించారు. క్రాప్ లోన్ సంవత్సరంలోపు రెన్యూవల్ చేసుకోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుండి 3 శాతం వడ్డీ మాఫి లభిస్తుందని, లేకపోతే వడ్డీ మాఫికి అర్హత కోల్పోతారని అంతేకాకుండా అధిక వడ్డీ పడుతుందని తెలిపారు. ఇతర రుణాల గురించి అవగాహన కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్యాషియర్ వి. తిరుపల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సక్కారం అశోక్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, ఎంపీటీసీ తోట జ్యోతి మనోహర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బైకాన్ ముకేష్ పాల్గొన్నారు.

లారీల కాంట్రాక్టర్‌తో ఏగలేక పోతున్నాం

- డ్రైవర్లకు అదనపు డబ్బులిస్తేనే లారీలు పంపుతున్నారు
- సొసైటీ నిర్వాహకులు

నవతెలంగాణ-ధర్పల్లి

వర్షాకాలం పంటకు ఎన్నడూలేని విధంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని మండలంలోని హొన్నజీపేట సొసైటీ చైర్మెన్ రాజేందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వరి కొనేగోలు కేంద్రాలనుండి ధాన్యం తరలించేందుకు కాంట్రాక్టు పద్దతిలో ప్రభుత్వం లారీలకు డబ్బులు చెల్లిస్తుందని, ఐనా లారీల కాంట్రాక్టర్ కిషోర్ అదనంగా డ్రైవర్లకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాడని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే లారీలను పంపడం లేదని, అదనపు డబ్బుల విషయంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అదేంలేదని బుకాయిస్తు న్నారని వాపోయారు. లారీలు లేక తమ సొసైటీ పరిధిలో సుమారు 10 వేల బస్తాలు తూకం వేసి రవాణాకు సిద్దంగా ఉన్న లారీలు లేక రైతులు పడిగాపులు పడాల్సివస్తుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తూకాలు వేసిన వడ్లసంచులు అలాగే ఉంచడంతో ధాన్యానికి మరింత నష్టం వాటిల్లుతుందని రైతులు ఎంత గగ్గోలు పెట్టుతున్నప్పటికీ రైస్ మిల్లరు పట్టించుకోవడం లేదని తెలిపారు. లారీల కాంట్రాక్టర్ కిషోర్ అదనపు డబ్బులకు వేదించకుండా సకాలంలో లారీలు పంపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు, సొసైటీ నిర్వాహకులు వేడుకుంటున్నారు.

అవినీతి ఆరోపణలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం రాజారాంనగర్ కాలనీలో మున్సిపల్ అనుమతి లేకుండా అక్రమ ఇంటి నిర్మాణం చేస్తున్న విషయంలో వార్తలు ప్రచురించిన ఖోడే మనోహర్‌పై అవినీతి ఆరోపణలు చేసి బెదిరించిన మేర గంగాధర్‌తోపాటు ఈ వీడియోను వాట్సాప్ గ్రూపులో వైరల్ చేసిన కౌన్సిలర్ సుజాత భర్త ఎస్ఆర్ రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టులు సీఐ సురేష్ బాబుకు ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్‌కు గురువారం జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని 26వ వార్డులోని రాజారాం నగర్ కాలనీలో మున్సిపల్ అనుమతి లేకుండా అక్రమంగా ఇంటి నిర్మాణం కొనసాగుతుండడంతో మున్సిపల్‌లో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కాలనీవాసుల ఫిర్యాదుతో తేజ టీవీ విలేఖరి ఖోడే మనోహర్ అక్రమ కట్టడంపై వార్త ప్రచురించారు. అక్రమ కట్టడం వార్త రావడంతో కౌన్సిలర్ భర్త ఎస్ఆర్ రమేష్, ఇంటి యజమాని మేర గంగాధర్ విలేకరి మనోహర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దూషించారని పేర్కొన్నారు. ఇంటి యజమాని మేర గంగాధర్ విలేకరి మనోహర్ డబ్బులు తీసుకొని బెదిరిస్తున్నాడని, మరో రూ. 3 లక్షల డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నాడని వీడియో రికార్డుచేసి వాట్సాప్ గ్రూప్‌లో పెట్టాడని తెలిపారు. గంగాధర్ వీడియో రికార్డును ఎస్ఆర్ రమేష్ వాట్సాప్ గ్రూప్‌లలో సెండ్ చేసి వైరల్ చేశాడని తెలుసుకున్న విలేకరి మనోహర్ తన పరువుకు భంగం కలిగించి తనను బెదిరించిన ఇద్దరిపై చట్టరిత్యా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని సీఐ సురేష్ బాబును కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గణేష్ గౌడ్, పుట్టి మురళి, పొన్నాల చంద్రశేఖర్, చౌల్ సందీప్, శ్రావణ్, సాత్ పుతే శ్రీనివాస్, నరేందర్, సంజీవ్, విన్సెంట్, చరణ్ గౌడ్, గోలి పురుషోత్తం, పోహార్ క్రాంతి, చక్రధర్, దినేష్, శ్రావణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

టెక్నాలజీని అందుబాటులోకి తేవాలి

- ఘనంగా గ్లోబల్ యాక్సిసిబిలిటీ అవేర్నెస్ డే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మారుతినగరిలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో గ్లోబల్ యాక్సిసిబిలిటీ అవేర్నెస్ డేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడవల్లి శ్రీహరి రొటైర్డ్ ప్రొఫెషర్ (Visually challenged) పాల్గొని ప్రసంగించారు. వికలాంగులకు వీల్ చైర్స్ సౌకర్యం కల్పించడం ద్వారా వారి పనులను చేసుకోగలుగుతారని అన్నారు. తమ అవసరాలను టచ్ సింబల్స్ ద్వారా తెలియ చేయగలుగు తారన్నారు. మొబిలిటీ ద్వారా వారు స్వతంత్రంగా జీవించగలరు అని తెలిపారు. కావున ప్రభుత్వం వీరికి సాంకేతికతను టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ గౌరవ అతిథిగా హాజరై ప్రసంగించారు మానవునికి జ్ఞాపకశక్తి చాలా ప్రాధాన్యమైనది అందులో దీర్ఘకాలిక జ్ఞాపకశక్తి తాత్కాలిక జ్ఞాపకశక్తి ప్రస్తుత జ్ఞాపకశక్తి మూడు రకాలుగా అందులో మనం శ్రద్దతో విన్న వాటిని దీర్ఘకాలిక జ్ఞాపక శక్తి ఉంటుందన్నారు. దీనిని మనం రికవరీ చేయవచ్చు జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి చిట్స్ ద్వారా ప్లాకార్డు ద్వారా పజిల్స్ ద్వారా క్రాస్ వర్డ్స్ ద్వారా శిక్షణ ఇచ్చిన ట్లయితే జ్ఞాపక శక్తి చాలా పెరుగుతుందన్నారు మానసిక వికలాంగులు జ్ఞాపకశక్తి తప్పగా ఉంటుంది కాబట్టి వారికి అనేకసార్లు చెప్పాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ప్రోగ్రాం ఆపరేటర్ శ్రీనివాస్, గౌరీ శంకర్, మానసిక పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు, అందుల పాఠశాల సిబ్బంది, హెచ్ఐవి ఎయిడ్స్ ప్రోగ్రామ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముఖ్య అతిథి

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, బిర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పారుపల్లి రాంలింగారెడ్డి మాతృమూర్తి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పరామర్శించారు. కార్యక్రమములో డిసి ఎమ్మెస్ చేర్మెన్ సాంబారు మోహన్, ఇందల్వాయి జెడ్పిటిసి గడ్డం సుమన రవిరెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, ఆయా గ్రామాల సరోంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు ఉన్నారు.

నగేష్ రెడ్డి పరామర్శ

రామడుగు గ్రామ ప్రముఖ కాంట్రాక్టర్ రాంలింగారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాటిపల్లి నగేష్ రెడ్డి పరామర్శించారు. అయన వెంట కార్యకర్తలు ఉన్నారు.

టీఎన్జీవోఎస్ రాష్ట్ర, కేంద్ర సభ్యులకు సన్మానం

- శుభాకాంక్షలు తెలిపిన ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, ఎన్జీవోస్ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

టీఎన్జీవో కేంద్ర సంఘ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికై, బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, కేంద్ర సంఘ అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కోశాధికారి రామినేని శ్రీనివాస్ రావు కేంద్ర సంఘంలో జిల్లానుండి మొదటిసారి కార్యదర్శిగా పోల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా సతీష్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ అధ్యక్షతన నాంపల్లి హైదరాబాద్‌లో గల టిఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయంలో గురువారం గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించగా, సానుకూలంగా స్పందించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి , టిఎన్జీవో మాజీ జిల్లా కార్యదర్శి, ఆడిట్ ఆఫీసర్ సంఘం అమృత్ కుమార్, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, సతీష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, గుడికందుల సంజీవయ్య, జనార్ధన్, సతీష్ కుమార్, దినేష్ బాబు, షికారి రాజు, మహేందర్, జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్ , టీఎన్జీవో సలహాదారులు ఆకుల ప్రసాద్ హాజరయ్యారు.



కేంద్ర, రాష్ట్ర సభ్యులను సన్మానిస్తున్న జిల్లా నాయకులు

నవతెలంగాణ
కామారెడ్డి
3
శుక్రవారం 19 మే 2023

ఏఎంసీ వైస్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-వర్ని

ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగపూడి గోపాల్ జన్మదినం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. వర్ని మండల అధ్యక్షులు గిరి, మోస్రా మండల అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బీజేపీ ఓబీసీ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీజేపీ ఓబీసీ సమావేశానికి బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైండ్ల పోచన్న ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండల ఓబీసీ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని నాగోల్‌లో జరుగుతున్న సమావేశానికి బయల్దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అణిచి వేస్తుందని, రాష్ట్ర కేబినెట్‌లో బీసీ ముగ్గురు ఉండటం దీనికి నిదర్శనమని అన్నారు. ఎలక్షన్లప్పుడు మాత్రమే కేసీఆర్‌కు బీసీలు గుర్తుకు వస్తారని బీసీలందరూ కలిసి పోరాడి బీసీల హక్కుల నెరవేర్చటానికి ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. సమావేశానికి పోతుగంటి సాయిలు, మర్రి బాలయ్య, సతీష్ మహిళలు తరలివెళ్లారు.

సురాయిపల్లిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని సురాయిపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కూచంపల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచితంగా కంటి పరీక్షలతో పాటు కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్టు వివరించారు. మొదటిరోజు 60 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 25 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, కాంత్‌రెడ్డి, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

డిమాండ్లు సాధించేవరకూ సమ్మెలోనే

- ఐకేపీ వీవోఏలు



సమ్మెలో పాల్గొన్న వీవోఏలు

నవతెలంగాణ-ఎడపల్లి

తమ డిమాండ్లు సాధించేవరకూ సమ్మెలోనే ఉంటామని ఐకేపీ వీవోఏలు తెలిపారు. మండల కేంద్రంలోని చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏల మండల అధ్యక్షులు సుదర్శన్, పోచయ్య, యూసుఫ్ మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కొమరవ్వ, కుమ్మరి పుష్ప, జంగం సంధ్య, కొమురవ్వ, మహేశ్వరి, లత, శోభ, నసీర బేగం తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో దుర్కి వాసి ఆత్మహత్య

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన సంపత్ అనే బ్యాంకు ఉద్యోగి మణిపూర్ రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్నట్లు దుర్కి గ్రామస్తులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన రాజు అనే కిరాణ వ్యాపారికి ఒకే ఒక కొడుకు సంపత్‌కు ఉద్యోగం రావడంతో గత సంవత్సరమే పెండ్లి చేశారు. ఉద్యోగరీత్యా మణిపూర్‌కు బదిలీపై వెళ్లాడు. కుటుంబ తగాదవల్లే బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్యకు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనతో వారి కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శవం కోసం హైదరాబాద్ వెళ్లినట్లు తెలిపారు.



సంపత్ (ఫైల్)

బోర్గాంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



పంపిణీ చేసిన చెక్కులతో లబ్దిదారులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గాం గ్రామ పంచాయతీ ఆవరణలో ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్టు సర్పంచ్ వాణి సాయిరెడ్డి, ఉప సర్పంచ్ ఫెరోస్ ఉద్దీన్ పేర్కొన్నారు. మనోహర్ రూ.48000, సిద్ధ ప్రకాష్‌కు రూ.28000, కొజ్జా ప్రమీలకు రూ.16 వేల చెక్కులను అందజేసినట్టు వివరించారు. కార్యక్రమంలో రెంజల్ సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, డైరెక్టర్ సాయిరెడ్డి, పి.రాజుపురం లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలి

- ప్రభుత్వ విప్‌ను కోరిన సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య



విప్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-దోమకొండ

మాచారెడ్డి మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి చుక్కాపూర్ ఆలయం ఆవరణలో ఆదివారం ఉదయం 11 గంటలకు చెరుకు అభివృద్ధి కమిటీ అధ్యక్షుల (గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ) ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను హైదరాబాదులోని తన నివాసంలో సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య గురువారం కలిసి ఆహ్వానించినట్టు తెలిపారు. ఆయనతోపాటు దోమకొండ జడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్, సీడీసీ డైరెక్టర్ బద్దం ప్రతాపరెడ్డి, మైపాల్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- సూచించిన ప్రత్యేకాధికారులు
- పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు పరిశీలన

నవతెలంగాణ-విలేకరుల బృందం

నసురుల్లాబాద్ : మనం నివసించే ఇంటితో పాటు మనం పని చేసే కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నసురుల్లాబాద్ మండల స్పెషల్ ఆఫీసర్ యాదవ్ సూచించారు. గురువారం మండలంలోని దుర్కి, నెమ్లి, తదితర గ్రామాల్లో ఉన్న వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అన్నారు. గ్రామస్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయవద్దన్నారు. చెత్త బుట్టలోనే వేయాలన్నారు. వాహనాలను క్రమపద్ధతిలో నిలుపాలన్నారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది కలిసికట్టుగా కార్యాలయాలను ప్రతి రోజూ శుభ్రం చేయాలన్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సైతం అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రాము, వివిధ సర్పంచులు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో శానిటేషన్ పనులు సక్రమంగా చేయాలి..

వర్ని : గ్రామాలలో శానిటేషన్ పనులు సక్రమంగా కొనసాగించాలని ఎంపీడీవో బసురుద్దీన్ అన్నారు. గురువారం అపాంధిఫారం, వకీల్ ఫారం, శ్రీనగర్ గ్రామాలలో పనులను ఆయన పరిశీలించారు. గ్రామాలలో హరితహారం మొక్కలకు, నర్సరీ మొక్కలకు నీటి సౌకర్యం అందేలా చూడాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు చుట్టూ నీరు నిలిచేలా గుంతలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ పనులు మాత్రం ఎప్పటికప్పుడు చేస్తూ ఉండేలా చూడాలని తెలిపారు. వారితోపాటు ఏపీవో మంజుల, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.



నసురుల్లాబాద్ : వార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

కంపోస్ట్ షెడ్ పనులు పరిశీలన..

పెద్దకొడప్‌గల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సకాలంలో పారిశుధ్య పనులను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ తెలిపారు. మండలంలోని కుబేర నాయక్ తండాలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి రవీందర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు గడువు లోపు పారిశుధ్య పనులు పూర్తి చేయాలని సూచించారు. దీనితో పాటుగానే ఆయా గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు పేరుకపోయిన చెత్తాచెదారాలు, పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని హరితహారం కింద నాటిన మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సరైన సమయంలో సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాణి, ఎంపీవో సురేకాంత్, పంచాయతీ సెక్రటరీ శివాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వర్ని : డ్రయినేజీలు పరిశీలిస్తున్న ఎంపీడీవో

మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలి..

ఎడపల్లి : మురికి కాలువలను శుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారిని నందకుమారి అన్నారు. మండలంలో బుధవారం నుంచి 23వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలతో ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, మంగళ్ పాడులో పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్ : పనులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

రైతుల రాబడిపైనే ప్రభుత్వం దృష్టి

- ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-పిట్లం

రైతుల రాబడిపైనే తెలంగాణ రాష్ట్రం దృష్టి సారిస్తుందని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో చిల్లర్గి సింగిల్ విండో చైర్మెన్ శపథం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, డీసీసీబీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాల కాలంలో రైతులు పండించిన అన్ని పంటలను కొనుగోలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాల హయంలో కేవలం వరి ధాన్యం కొనుగోలు చేస్తే తాము పెసర, మినుము, కంది, శనగ, సూర్య పువ్వు జొన్నలు కొనుగోలు చేస్తున్నామన్నారు. జొన్నలు సగానికి సగం ప్రభుత్వానికి నష్టం వాటిల్లినా రైతుల లబ్ది కోసం మన ఉమ్మడి జిల్లాతో పాటు ఆదిలాబాద్, మెదక్, జిల్లాలో కొనుగోలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేసీఆర్ హయంలో రైతులకు, పేదలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. దేశంలో 50 శాతం భూభాగం వ్యవసాయ భూమి ఉందని పేర్కొన్నారు. 2014లో వ్యవసాయం ఎలా ఉందో, బీఆర్ఎస్ అధికారం చేపట్టిన తర్వాత ఎలా ఉందో చెప్పనవసరం లేదన్నారు. గత ప్రభుత్వాల హయంలో వందలాది చెరువులు కొద్దిపాటి వర్షానికి కట్టలు కొట్టుకుపోయేవన్నారు. కేసీఆర్ హయంలో మిషన్ కాకతీయ కింద చెరువుల పూడిక తీయడం, కట్టలు పెంపొందించటం, అలుగు తూములు రిపేర్ చేయటం, గట్టు కాలువలు తీయడం, చెక్ డ్యాములు, లిఫ్ట్ ఇరిగేషన్ పెంపొందించడం వల్ల భారీ వర్షాలు కురిసిన చెరువులకు నష్టం వాటిల్లడం లేదన్నారు. దేశంలో భూగర్భ జలాలు పెరిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సర్వేలు నివేదిస్తున్నాయని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వాసవి రమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు విజయ్, నర్సాగౌడ్, శశి తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పాడి, మత్స్య పరిశ్రమలకు బ్యాంకర్లు రుణాలను అందించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి

జిల్లాలో పాడి, మత్స్య పరిశ్రమలకు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలను అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం 2023 మార్చి త్రైమాసిక బ్యాంకుల రుణ వితరణ, పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యా రుణాలను ఇవ్వడానికి బ్యాంకర్లు జిల్లా కేంద్రంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో స్టాళ్లు ఏర్పాటు చేసి యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.665 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. జిల్లాలో 8000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరడానికి బ్యాంకర్లు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ శాఖలలో పెండింగ్లో ఉన్న రుణాలను సత్వరమే అందించాలని కోరారు. ఈ సందర్భంగా 2023-24 బ్యాంకుల వార్షిక ప్రణాళిక కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్లు అంబరీష్, నవీన్, ఎల్‌డీఓలు అనిల్, ప్రసాద్, ఎల్డీఎంలు చిందం రమేష్, భార్గవ్ సుదీర్, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

'బోధన్ జిల్లా' డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- ఆర్డీఓ రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్

బోధన్ జిల్లా సాధన కోసం బోధన్ న్యాయవాదులు గత 151 రోజులుగా చేస్తున్న రిలే దీక్షల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు. గురువారం ఆయన జిల్లా సాధన కోసం రిలే దీక్షలు చేస్తున్న న్యాయవాదుల దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. బోధన్ జిల్లా సాధన విషయం ప్రభుత్వం పరిధిలో ఉంది కనుక ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి సాధ్యసాధ్యాలను విశ్లేషించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అంతవరకు వేచి ఉండాలని ఆయన న్యాయవాదులతో పేర్కొన్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్ దీక్షలో ఉన్న న్యాయవాదులు గంగారెడ్డి, సీ.హెచ్ హనుమంత్‌రావ్, అర్జున్ రాండర్, శంకర్, సాయిలు వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ..

జిల్లా సాధన కోసం చేస్తున్న రిలే దీక్ష గురువారం నాటికి 151 రోజుకు చేరుకున్నాయని, ప్రస్తుతం తాత్కాలికంగా దీక్షా శిబిరాన్ని ముగిస్తున్నామని అన్నారు. త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటించి దీక్షలు చేపట్టడంపై అన్ని వర్గాల వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కులకర్ణి దత్తాత్రేయ, అడ్లూరి శ్రీనివాస్, తర్ల శంకర్, బాణోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

దేవాయిపల్లిలో రోటోవేటర్ చోరీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని దేవాయిపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలం నుంచి రూ.లక్ష విలువైన రోటోవేటర్ చోరీకి గురైనట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. దేవాయిపల్లి గ్రామ శివారులోని బ్రాహ్మణపల్లి రోడ్డులో ఉన్న ఏనుగు జైపాల్‌రెడ్డి వ్యవసాయ పొలం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు పొలం దున్నే రోటవేటర్‌ను ఎత్తుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై రైతు జైపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పారిశుధ్య వారోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-లింగంపేట్

ఈనెల 17 నుంచి 23 వరకు గ్రామాల్లో చేపట్టే పారిశుధ్య వారోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస రావు అన్నారు. గురువారం మండలంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు పారిశుధ్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా వారోత్సవాల్లో భాగంగా మురికి కాలువల్లో చెత్త చెదారం లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా పైప్‌లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతు చేయాలన్నారు. దోమలు వ్యాపించకుండా దోమలు నిల్వ ఉండకుండా మురికి కాలువలో చెత్త చెదారం తొలగించాలన్నారు. మురికి కాల్వలకు ఇరువైపులా చెట్లు ఉన్నట్టయితే వాటిని వెంటనే తొలగించాలని బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలన్నారు. వారం రోజులపాటు పారిశుధ్య వారోత్సవాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ సురేందర్, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీఓ ప్రభాకర్ చారి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ శ్రీనివాస్



కంటివెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-ఎడపల్లి

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని ఎంఎస్సీ ఫారం గ్రామంలో గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కే శ్రీనివాస్ తో పాటు స్థానిక సర్పంచ్ విజయకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కిన విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ సలీం, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినీత్, ఆసుపత్రి పాలనాధికారి రాములు, పర్యవేక్షకులు రాజేశ్వర్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎడపల్లి ఎంపీపీ కే శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. ఈనెల 15న ప్రారంభమైన తెలంగాణ ముఖ్యమంత్రి కప్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం సాయంత్రం ముగిసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కబడ్డీ, ఖోఖో, పోటీలలో గెలుపొందడంతో గురువారం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో క్రీడాకారులకు ప్రశంస పత్రాలతో పాటు మోడగల్స్‌ను, కప్పును ప్రజా ప్రతినిధులు అధికారులు అందజేశారు. అంతకుముందుగా క్రీడాకారులకు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ రాజేందర్, ఉప సర్పంచ్ హనుమంతు, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి, కార్యదర్శుల యూనియన్ ఎడపల్లి మండల అధ్యక్షులు ఉదయభాస్కర్, ఎంపీటీసీ శ్రీ సుధా నాగేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, మహమ్మద్ సలీం, జగదీశ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సురేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు సన్మానం

ధర్పల్లి ఎంపీడీఓగా కె.లక్ష్మణ్


బాధ్యతలు చేపడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-ధర్పల్లి

మండల పరిషత్ అధికారిగా కె లక్ష్మణ్ గురువారం బాధ్యతలు సీకరించారు. ఈయన జక్రాన్ పల్లి మండలం నుండి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మూడున్నర యేండ్లుగా ధర్పల్లి ఎంపీడీఓగా విధులు నిర్వహించిన మల్యాల నటరాజ్ జక్రాన్ పల్లికి బదిలీపై వెళ్లినట్లు వివరించారు.

ఐటీఐ కళాశాలల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్స్‌లో ప్రవేశాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాదు జిల్లా లో ని పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో 2023-24,25 విద్యాసంవత్సరానికి ఎన్సివిటి పాటర్న్‌క్రింద ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్స్‌లో మొదటి దఫా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బాలికల ఐటిఐ ప్రిన్సిపాల్ వి లక్ష్మణ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 18నుండి 10-06-2023 వరకు http://ITI.telangana.gov.in వెబ్సైటు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఆఫీస్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కోనాసముందర్‌లో అగ్నిప్రమాదం

- రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మంటలు ఆర్పుతున్న ఫైరింజన్

మండలంలోని కోనసముందర్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు బాధితుడు కట్ట రాజన్న తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. బాధితుడు రాజన్న వివరాల ప్రకారం.. మండలంలోని కోనసముందర్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం కట్టరాజన్న పూరి గుడిసెలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన చుట్టుపక్కల వారు భీంగల్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలు అదుపు చేశారు. ఈ లోగా పూరి గుడిసెలో ఉంచిన ఒక బైకు, రెండు సైకిళ్ళు, పశువుల గడ్డి పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లవారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు బాధితుడు కట్ట రాజన్న తెలిపారు. తను ఒక సన్నకారు. రైతునని, అగ్ని ప్రమాదంతో రోడ్డున పడ్డానని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జవహర్ నవోదయ విద్యాలయాల్లో 11వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రతి సంవత్సరం 6 , 9 వ తరగతులలో ప్రవేశాల ప్రక్రియను నిర్వహిస్తుండగా, ప్రస్తుత 2023 - 24 విద్యా సంవత్సరంలో నూతనంగా 11వ తరగతిలో ప్రవేశాల కోసం జవహర్ నవోదయ విద్యా సమితి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు గురువారం నిజాంసాగర్ లోని నవోదయ విద్యాలయం ఇంచార్జి ప్రిన్సిపల్ ఎస్.గణపతి నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి 11వ తరగతి ప్రవేశాల నోటిఫికేషన్ గురించి జిల్లా పాలనాధికారి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ, గ్రామీణ ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు ఇది ఎంతో చక్కటి అవకాశం అని అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయాల్లో 11వ తరగతిలో ప్రవేశాలు పొందే అవకాశాన్ని అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల నుండి 2022 - 2023 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని, 01 - 06 - 2006 నుండి 31 - 07 - 2008 మధ్య జన్మించి ఉండాలని వివరించారు. ఈ నెల 31 వ తేదీ లోపు www.navodaya.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. జూలై 22 న ప్రవేశ పరీక్ష ఉంటుందని, పదవ తరగతి స్థాయిలో మెంటల్ ఎబిలిటీ, ఆంగ్లం, గణితం, సైన్స్, సోషల్ స్టడీస్ విభాగంలో ఆబ్జెక్టివ్ పద్ధతిలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో పరీక్ష ఉంటుందన్నారు.. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు

14వరకు పారిశ్రామిక శిక్షణ సంస్థలో అడ్మిషన్లకు అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ (ఐటిఐ) సంస్థలో అడ్మిషన్ 2023 నోటిఫికేషన్ వేయడం జరిగిందని ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.కోటిరెడ్డి ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8, 10 వ తరగతి పాసైన విద్యార్థులకు వృత్తి విద్యలో శిక్షణ పొంది, జీవితంలో త్వరగా స్థిరపడాలని కోరుకునే విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో (ఐ.టి.ఐ) ఉచితంగా అడ్మిషన్ పొంది, వివిధ పారిశ్రామిక కోర్సులలో శిక్షణ పొందడానికి 2023 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవని జిల్లా కన్వీనర్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) బాలుర ప్రిన్సిపాల్ అన్నారు. 14 సంవత్సరాల వయస్సు పైబడిన అభ్యర్థులు అర్హులని, ధరఖాస్తు చేసుకోవడానికి జూన్ 10 వరకు కలదు అని, వివిధ కోర్సుల కు వెబ్ సైట్ %ష్ట్రజూం://ఱట్‌.వశ్రీఱఅస్త్రుఅఖ.స్త్రశీఙ.ఱఅ% లో చూడాలని సూచించారు. వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకుని ఐ.టి.ఐ., కోర్సుల ప్రతిపాధికన వెబ్ ఆప్షన్స్ పెట్టి, అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లు, స్కాన్ చేసి అప్లోడ్ చేయాలన తెలిపారు. సీటు పొందడానికి మరిన్ని ఐ.టి.ఐ., కోర్సులను వెబ్ ఆప్షన్స్ పెట్టాలని తెలిపారు. మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం వెబ్ ఆప్షన్స్ ఆధారంగా సీట్లు కేటాయించబడుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ 9948195654, 9490057403 నెంబర్ లకు సంప్రదించాలని అన్నారు.

టీయూ పాలకమండలి తీర్మానాలను అమలు చేయాలి

- రిజిస్ట్రార్ పదవికోసమే వీసీ, పాలకమండలి ఇంత రచ్చనా?
- పీడీఎస్‌యూ


మాట్లాడుతున్న జన్నారపు రాజేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూఈ) లో జరిగిన నాలుగు పాలకమండలి సమావేశాలలో తీసుకున్న తీర్మానాలను పక్కాగా అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 19, 26న మే 5, 12న టీయూ పాలకమండలి సమావేశంలో పలు తీర్మానాలు చేశారని, ఇప్పటివరకు ఒక్క తీర్మానం అమలు చేయలేదని అన్నారు. అసలు సమావేశాలు ఎందుకు జరుపుతున్నారో...? ఎందుకు తీర్మానాలు చేస్తున్నారో..? జిల్లాలో విద్యార్థి లోకానికి అర్థం కావడం లేదని అన్నారు. 19న జరిగిన సమావేశ నిర్ణయాలపై హై కోర్టుస్టే విధిస్తే, మిగతా సమావేశాల నిర్ణయాలు ప్రభుత్వం ఎందుకు అమలు చేయించడం లేదని ప్రశ్నించారు. కేవలం రిజిస్టర్ పదవికోసమే వీసీ, పాలకమండలి ఇంత రచ్చ చేస్తున్నారా..? యూనివర్సిటీలో జరిగిన అవినీతిపై విచారణ చేయాలని చెప్పిన పాలకమండలి, ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారనీ అన్నారు. అవినీతి వీసీని ప్రభుత్వమే కాపాడుతుందని విమర్శించారు. వీసి విచ్చల విడి తనంతో చేస్తున్న అవినీతి, అక్రమాలపై విద్యార్థి సంఘాలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినపుడు చర్యలు తీసుకుంటే ఇప్పుడు యూనివర్సిటీలో ఈ గందర గోళ పరిస్థితి ఉండేది కాదని అన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉందని రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ఉందని అన్నారు. యూనివర్సిటీ లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం చక్కదిద్దకపోతే, ప్రభుత్వానికి చేతకాక పోతే జిల్లాలోని విద్యార్థి, యువజన, రాజకీయ పార్టీలు అన్ని ఐక్యం అయ్యి పోరాడి సాధించుకున్న యూనివర్సిటీని కాపాడుకుంటామని హెచ్చరించారు. యూనివర్సిటీ ఖజానాను విచ్చల విడిగా చేసిన ఖర్చులపై, కొనుగోళ్లపై అక్రమ నియామకాలు, ప్రమోషన్స్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మనోజ్, నిఖిల్, స్నేహిత, దుర్గ ప్రసాద్, ప్రవీణ్, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి దాడి

- నగదు అపహరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఆటో నగర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఒక వ్యక్తిపై దాడి చేసిన నగదు అపహరించారు. ఈ సంఘటన గురువారం తెల్లవారు జామున జరిగింది. మహబూబ్ ఖాన్ (60) పై గుర్తు తెలియని వ్యక్తులు రాడ్‌లతో తలపైకొట్టి గాయపర్చారు. ఆయనవద్ద అల్లుడికి సంబంధించిన ఆటో అమ్మగా వచ్చిన లక్ష ఎనభై వేల నగదును దొంగిలించారు. వివరాల్లోకి వెళ్లితే.. మహబూబ్ ఖాన్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో సహా ఆటో నగర్ గౌసియా మజీద్ ప్రాంతంలో నివసిస్తున్నారు. అయితే కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు వివాహం నిమిత్తం వెళ్లారు. కుతురు, అల్లుడు ఉన్నారు. ఉదయం నమాజ్ పూర్తి చేసుకుని వచ్చిన సమయంలో ఈ దాడి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు డోర్ కొట్టడంతో తలుపులు తీయగా ఆగంతకులు దాడిచేసి నగదును ఎత్తుకుపోయారు. ఆగంతకుల దాడిలో గాయపడిన మహబూబ్ ఖాన్ పరిస్థితి విషమంగా ఉంది. ఆయనను జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. మహబూబ్ ఖాన్ వద్ద నగదు ఉన్న విషయం తెలిసిన వారే ఈ దాడి చేసి దోచి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని మల్లాపూర్‌లో పారిశుధ్య వారోత్సవాల నిర్వహణలో బాగంగా గురువారం పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్‌వెస్లి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నిజామాబాద్ డివిజన్ పంచాయతీ అదికారి నాగరాజు ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ నెలా17 నుండి 23 వరకు జరుగు పారిశుధ్య వారోత్సవాలు చేపడుతున్నారు. పనుల వివరాలను సర్పంచ్ లోలం సత్యనారాయణ, ఎంపిఓ రాజ్ కాంత్ రావు, పంచాయతీ కార్యదర్శి అనూషలను అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలు అందజేశారు. గ్రామంలో నిర్మించిన పల్లె పకృతి వనం, డంపింగ్ యార్డ్, వైకుంఠ ధామంను తనీఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామలలో చేత్త లేకుండా, పరిశుభ్రత పాటించే విధంగా ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని సూచించారు.

కంటి వెలుగు సిబ్బందికి సన్మానం


సన్మానిస్తున్న సర్పంచ్, తదితరులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తయినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కంటి వెలుగు వైద్య బృందం, సిబ్బందిని సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరం విజయవంతం అయ్యేందుకు సహకరించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో కంటి వెలుగు శిబిరం గత నెల 17 నుండి ఈనెల 12 వరకు కొనసాగింది. ఈ శిబిరంలో 18 సంవత్సరాలు పైబడిన 2450 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. దగ్గర చూపు అద్దాలు అవసరమైన 141 మందికి అందించారు. దూరం చూపువారిని 213 మందిని గుర్తించారు. వీరిలో 69 మంది అద్దాలు అందించగా, మిగిలిన 144 మందికి త్వరలోనే అద్దాలను అందిస్తామని తెలిపారు. మోతి బిందు కంటి ఆపరేషన్లు అవసరమైన 83 మందిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి రెఫర్ చేశారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరం వైద్యులను, సిబ్బందిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ గౌడ్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ, ఏఎన్ఎం అమృత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ కార్యవర్గం ఎన్నిక


చామంతి లక్ష్మీ


గోవర్ధన్


కొండగంగాధర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు సంఘం నాయకులు తెలిపారు. జిల్లా విస్తత సమావేశం బుధవారం నాందేవ్ వాడలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మధ్యాహ్న బోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్ తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొండగంగాధర్, అధ్యక్షురాలుగా చామంతి లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్‌తోపాటు మరో ఆరుగురు ఆఫీస్ బేరర్లను ఎన్నుకున్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కార్మికులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు, సంఘాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులపై మధ్యాహ్న భోజన కార్మికులు అప్రమత్తంగా ఉండి సిఐటియు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు, మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం కాదని, కనీస వేతనం 21 వేల రూపాయలు అందించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్లాబ్‌రేట్లు పెంచాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, కార్మికులందరికీ ఒకే యూనిఫామ్ ఇవ్వాలని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న బిల్లులు రాక అనేక ఇబ్బందు లు పడుతున్నారని అన్నారు. సమస్యల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావా లని పిలుపునిచ్చారు.

యాదవ, కురుమలతో ఆందోళనలు చేయించడం సరైంది కాదు

- కాంగ్రెస్ నగర అధ్యక్షులు కేశ వేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్


మాట్లాడుతున్న కేశవేణు

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాజారాం యాదవ్ యాదవులు, కురుమలతో బలవంతంగా చేయించడం సరైనది కాదని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కేశ వేణు మండిపడ్డారు. బుధవారం రాజారామ్ యాదవ్ యాదవ, కురుమలతో బలవంతంగా రేవంత్ రెడ్డి వాఖ్య లకు నిరసనగా చేయించిన ధర్నాకు కౌంటర్‌గా కేశ వేణు గురువారం కాంగ్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ.. ఇది కేవలం రాజారామ్ యాదవ్ వ్యక్తిగతంగా చేసిందని, యాదవ, కురుమ సోదరులు నిరసనకు రాకుంటే జరిమానా విధిస్తామనే ధోరణితో బెదిరించారని దీనిని జిల్లా కురుమ సంఘం అధ్యక్షునిగా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కేశ వేణు తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని మాత్రమే అన్నారని, యాదవులు, కురుమలను కించపరిచే విధంగా ఎలాంటి వాక్యాలు చేయలేదని, దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ఉన్నాయని, యాదవులు, కురుమ సోదరులు రాజారాం లాంటి వ్యక్తుల మాటలకు భయపడవద్దని ఆయన అన్నారు. కేసీఆర్ ,కేటీఆర్ రాష్ట్రంలో ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా అక్కడ ఉన్న గొల్ల కురుమలకు మాత్రమే రెండవ విడత గొర్రెలు పంపిణీ చేస్తున్నాడని, రాష్ట్రవ్యాప్తంగా డీడీలు కట్టిన వారికి ఎందుకు గొర్రెలు పంపిణీ చేయడం లేదని ఏ రోజైనా రాజారాం యాదవ్ కేసీఆర్ కేటీఆర్ లకు వినతిపత్రం ఇచ్చార అని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా గొల్ల కురుమల సోదరుల ఖాతాలలో డబ్బులు వేసి ఎన్నికలు ముగియగానే ఖాతాలను కెసిఆర్ బ్లాక్ చేయించడం జరిగిందని తెలిపారు. మునుగోడులో గొల్ల కురుమలను టీఆర్ఎస్ మోసం చేస్తుంటే ఎందుకు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇవ్వలేదని ప్రశ్నించారు. గొర్రెలు పంపిణీ చేస్తానని రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పై నిరసనకు సిద్ధం కావాలని అన్నారు. రాజారామ్ యాదవ్ ఇచ్చిన గాంధీభవన్ ముట్టడి కార్యక్రమానికి ఎవరు వెళ్లే అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేణు రాజ్, కురుమ కేశ మహేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి రవీందర్, కురుమ సాయిబాబా, విపుల్ గౌడ్, ప్రీతం, అష్రఫ్, సాయి, ప్రసాద్, నిఖిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ యూత్ క్విజ్ కాంపిటీషన్‌పై సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ భవన్ నందు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేణు రాజ్ అధ్యక్షతన రాజీవ్ గాంధీ ఆన్లైన్ యూత్ క్విజ్ కాంపిటీషన్ గురించి సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. యువతను మేల్కొల్పే విధంగా కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ ఆన్లైన్ యూత్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తుందని తెలిపారు. జూన్ 1 వరకు7661899899 నెంబర్‌కు మిస్ కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, జూన్ 2న ఆన్లైన్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు. పరీక్ష పోటీలో మొదటి బహుమతి ల్యాప్ టాప్, రెండవ బహుమతి స్మార్ట్ ఫోన్, మూడో బహుమతి టాబ్లెట్, మహిళా టాపర్లకు ఇ-స్కూటీ, నియోజకవర్గానికి 10 స్మార్ట్ వాచ్‌లు, 10 ఇయర్ ప్యాడ్లు, 10 హార్డ్ డ్రైవ్‌లు, 10 పవర్ బ్యాంకులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు యువకులకు కళాశాలలోని విద్యార్థులకు రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ గురించి తెలియజేసి ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గానికి 15వేల మందికి తగ్గకుండా రిజిస్టర్ చేసుకునే విధంగా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, శశి, ప్రవీణ్, దిగంబర్, వరుణ్, అష్రఫ్, నిఖిల్, మహేష్, ముదాసీర్ తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైసుమిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న ప్రభాకర్

తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- వి.ప్రభాకర్ అన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని, రోజులు గడుస్తున్నా నేటికీ పూర్తికాని కొనుగోలు వెంటనే కొనుగోలు కేంద్రాలను ఎక్కువ ఏర్పాటు చేసి ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కుమార్ నారాయణభవన్లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో తరుగు, కడ్తాపేరుతో రైతులను మోసం చేస్తూ రైతుల నుండి దోచుకుంటున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రైతులను ఇబ్బంది పెట్టద్దని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పినా దానికి భిన్నంగాఈ రైస్ మిల్లర్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామ రైతు నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని దత్తు రైస్ మిల్లర్ యాజమాన్యం టన్ను వరకు రైతును మోసం చేసిందన్నారు. రైతు అప్రమత్తమై అదే లారీని వేరే కాంటా పైన జోకిపిస్తే టన్ను వరకు ఎక్కువ వచ్చిందన్నారు. వెంటనే రైస్ మిల్లర్ యాజమాన్యం దత్తు గంగారెడ్డి మునిందు కలిసి లారిని దించుకోవడం జరిగిందని వారు అన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని, ఎకరానికి రూ. 10వేలు చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు.కొన్ని రోజులైతే ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న కొనుగోలు పూర్తికానటువంటి పరిస్థితి ఉందని వారు అన్నారు. తక్షణమే మంత్రులు జోక్యం చేసుకొని వరి కొనుగోలు పూర్తి చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒక్కో రైస్ మిల్ వద్ద పదులలారీలు పది రోజులుగా ఉంటున్నాయని, రైతులతో రైస్‌మిల్ యజమానులు తరుగు ఇస్తామని వాట్సప్ లో పెడితేనే దించుకుంటామని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. రైతులను, రైతు సంఘం నాయకులను ప్రజా ప్రతినిధులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి ఏ రైతుకు నష్టం జరగకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే రైతులతో పెద్దఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు చెల్లించారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి దేవారం, ఏరియా నాయకులు రాజన్న, నిఖిల్, అరవింద్ నరేందర్ లు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన సర్పంచ్



నవతెలంగాణ- ఆర్మూర్

చీఫ్ మినిస్టర్ కప్ 2022-23 మండలం లోని సోషల్ వెల్ఫేర్ ,పిప్రి లో ఆటల పోటీలు నిర్వహించగా మండలంలోని సుర్బిర్యాల్ గ్రామం కబడ్డీలో విన్నర్‌గా, వాలీ బాల్ లో రన్నర్ గా 100 మీటర్ల రన్నింగ్‌లో విన్నర్ గా సాయియోగేష్ గెలుపొందారు. ఈసందర్భంగా సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్ అభినంధించి వారికీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో గెలవడానికి ప్రత్యేక శ్రద్ధను చూపిస్తూ అన్ని రకాలుగా సహాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి కుమార్, యోగేష్ కన్నా, అన్వేష్, మహిపాల్, అజయ్, బన్నీ, దినేష్, ఉదయ్, హరీష్, నవీన్, ముకేశ్, మహేష్, దిలీప్, సంజయ్, శ్రవణ్, గంగరాజ్ క్రీడాకారులు పాల్గొన్నారు..

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్, పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు వివా ఆధ్వర్యంలో అందజేస్తున్నట్టు డివిజన్ అధ్యక్షులు గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధి వార్లై, 10లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థుల వివరాలను ఈనెల 25లోపు గంగాధర్-9398134873, సత్యనారాయణ-9440038459, నటరాజ్ 9704788075 నంబర్లకు తెలుపా లని కోరారు. ఇంటర్, పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు పాసైన వారు, ఎంసెట్, ఐఐటీలో సీట్ సాధించిన వారు, అన్నిరకాల డిగ్రీలు, పీజీ కోర్సులు అత్యుత్తమ శాతంతో పాసైన విద్యార్థులకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విశ్వస్ఫూర్తి ప్రతిభాపురస్కారాల కార్యక్రమం జూలైలో నిర్వహించ నున్నట్టు పేర్కొనారు. విశ్వబ్రాహ్మణ నాయకులు సమాచారం అందించి పిల్లలందరూ అవార్డులు పొందేలా ప్రోత్సహించాలని తెలిపారు.